ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, మే 14, 2026 | సంపుటి - 22 | సంచిక 225 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

- ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్
- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా వెల్లడి



హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు.

**హైదరాబాద్,మే 13 (నినాదం):** భారత్ ఫ్యూచర్ సీటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్

▸▸తరువాయి 2లో..

## నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

### దేశవ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు

### ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన




**న్యూఢిల్లీ,మే13(నినాదం):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ`2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

▸▸తరువాయి 2లో..

### హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పరీక్షల ఒత్తిడితోనే ఆత్మహత్య : పోలీసుల అనుమానం

2

## భగీరథ్ అప్‌స్కాండింగ్

### నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం



## 15న ఆధారాలతో విచారణకు వస్తా

**పోలీసులకు బండి భగీరథ్ లేఖ • విచారణకు గైర్హాజరు**

**హైదరాబాద్, మే 13(నినాదం):** పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు.

## క్రైంలో తెలంగాణ రైజింగ్

- వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ..కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు.

### భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలి

- పొదుపు సూత్రాలు తెలంగాణకు
- నిధులు మాత్రం ఆంధ్రాకా ..?
- ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్, నినాదం:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆరఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడారు.




### పోక్సో కేసులో మహిళా అధికారికి ఐదేళ్ల జైలు

2

**ఒంగోలు, నినాదం:** పోక్సో కేసులో ఓ మహిళా ప్రత్యేక అధికారికి ఐదేళ్లు జైలు శిక్ష విధిస్తూ పోక్సో కోర్టు జిల్లా న్యాయమూర్తి కె.శైలజ తీర్పునిచ్చారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు వివరాల తెలిపారు.

## మత్తిచ్చి కాళ్లు.. చేతులు కట్టేసి..

### వృద్ధదంపతుల ఇంట్లో దోపిడీ



- 60 తులాల బంగారం, 15 కేజీల వెండి..
- డాలర్లు సహా విలువైన వస్తువుల అపహరణ
- మత్తు దిగాక సాయం కోసం అరిచిన బాధితులు
- పది రోజుల ముందే రెక్కీ నిర్వహించిన నిందితులు
- పక్కా ప్రణాళికతోనే దోపిడీ అని పోలీసుల అనుమానం
- నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

**జవహర్‌నగర్, మే 13 (నినాదం):** రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య ఘటన మరువక ముందే తెలంగాణలో మరో సంచలన దోపిడీ ఘటన వెలుగులోకి వచ్చింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ ప్రాంతంలోని గోల్ఫ్ ఎంక్లేవ్‌లో వృద్ధ దంపతులకు మత్తుమందు ఇచ్చి కట్టేసి భారీ దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.

**పోలీసుల కథనం ప్రకారం..**

విశ్రాంత ప్రొఫెసర్ మురళీమోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) కౌకూర్‌లో నివసిస్తున్నారు. కొంతకాలంగా నేపాల్‌కు చెందిన వ్యక్తులు వారి ఇంట్లో పనిమనుషులుగా పనిచేస్తూ నమ్మకం సంపాదించారు. పది రోజుల క్రితం మరో మహిళను బంధువుగా పరిచయం చేసి ఇంట్లోనే పనిచేయించడం ప్రారంభించారు.



బాధిత దంపతులు

పక్కా ప్రణాళికతో సోమవారం రాత్రి "పుట్టినరోజు వేడుకలు" అంటూ వృద్ధ దంపతులను నమ్మించిన నిందితులు, వారు భోజనం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా బెదిరించారు. "మమ్మల్ని చంపకండి.. మీకు కావాల్సింది తీసుకెళ్లండి" అంటూ బాధితులు వేడుకున్నా వినకుండా, వారికి మత్తుమందు ఇచ్చి బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లి చేతులు, కాళ్లు కట్టేశారు.

▸▸తరువాయి 2లో..



## బీజింగ్ చేరుకున్న ట్రంప్

### 9 ఏళ్ల తరవాత మళ్లీ చైనా పర్యటన

2

**బీజింగ్, నినాదం:** మూడు రోజుల పర్యటన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌కు చేరుకున్నారు. చివరిసారి 2017లో ట్రంప్ చైనా వెళ్లారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ చైనా పర్యటనకు వెళ్లారు. ఇరాన్ యుద్ధం, చైనాతో ట్రేడ్ వార్, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం నేపథ్యంలో ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయా విషయాలపై చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో ట్రంప్ చర్చించనున్నట్టు సమాచారం.

## ప్రేమ, పెళ్లి పేరుతో మోసం

- మహిళా కానిస్టేబుల్‌ను వంచించిన ఎస్ఐ
- కొల్లూరు ఎస్ఐ సురేశ్ సస్పెన్షన్



**హైదరాబాద్, మే 13 (నినాదం):** మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో ఓ ఎస్సై మోసం చేశాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాక ఉన్నతాధికారులు సదరు ఎస్సైని సస్పెండ్ చేశారు.

2

## లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

### గచ్చిబౌలిలో ఐదేళ్ల చిన్నారి మృతి



**హైదరాబాద్, నినాదం:** గచ్చిబౌలిలో తీరని విషాదం చోటుచేసుకుంది. లిఫ్టులో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత పడింది. గౌలిదొడ్డిలోని ఒక ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఓ బాలిక లిఫ్ట్ లో ఇరుక్కుని మృతి చెందింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి.. గౌలిదొడ్డి లోని మహి ఉమెన్స్ పీజీ హాస్టల్ లో వంట



## పశువుల అక్రమ రవాణాపై నిఘా

- బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు
- ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం
- అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే13 (నినాదం):** తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్

2

ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు

6

## చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని

అదేబాటలో హోంమంత్రి అమిత్ షా

పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట

## భారత్‌కు ఇంధన కొరత రానివ్వం

2

- సరఫరాలో లోటు రాకుండా చూస్తాం
- రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హామీ

**మాస్కో, నినాదం:** ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వబోమని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హామీనిచ్చారు.



## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె
- అన్నాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్

2

## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

- వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు
- ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్
- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని





# బీజింగ్ చేరుకున్న ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా చైనా చేరుకున్నారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌తో పాటు చైనా వెళ్లారు. తాను కూడా బీజింగ్ చేరుకున్నట్టు మస్క్ ట్వీట్ చేశారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా చైనాకు వెళ్లినట్టు సమాచారం . చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి . ఇదే సమయంలో ఇరాన్ యుద్ధం కూడా ఈ సమావేశానికి ప్రధాన అజెండాగా మారింది. చైనా ప్రభావంతో ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. బీజింగ్ విమానాశ్రయంలో ట్రంప్‌నకు ఘన స్వాగతం లభించింది. చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్, ట్రంప్‌నకు స్వాగతం పలికారు.

# ఇంటర్ పరీక్ష రాసిన మాజీ మావోయిస్ట్ దేవ్‌జీ

జగిత్యాల :

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ఇంటర్ పరీక్షకు హాజరయ్యారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆయన ఈ పరీక్ష రాశారు. 1980`82లో దేవ్‌జీ కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివారు. విద్యార్థి రాడికల్ య□నియన్‌లో పనిచేస్తున్న సమయంలో సెకండియర్ తెలుగు పరీక్షను ఆయన బహిష్కరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసిన ఆయన.. ఇంటర్ బోర్డు ప్రత్యేక అనుమతితో పరీక్ష రాశారు. బుధవారం కోరుట్లలోని మ్యాస్టో జూనియర్ కళాశాలలో తెలుగు పరీక్ష రాశారు. న్యాయవాద కోర్సు చేసి పేదల కోసం పనిచేస్తానని దేవ్‌జీ చెప్పారు.

# మత్తిచ్చి కాళ్లు.. చేతులు కట్టేసి..



అనంతరం బీరువాలను చిందరవందరగా చేసి సుమారు 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కేజీల వెండి, మూడు వేల డాలర్లు, ఇతర విలువైన వస్తువులను అపహరించారు. అనంతరం ఇంటికి తాళాలు వేసి ఆటోలో పరారైనట్లు పోలీసులు గుర్తించారు. మత్తుమందు ప్రభావంతో బాధితులు మంగళవారం మధ్యాహ్నం వరకు స్పృహలోకి రాలేదు. అనంతరం తేరుకున్న వారు "హెల్ప్.. హెల్ప్" అంటూ అరవడంతో స్థానికులు గమనించి ఇంటి తాళాలు పగులగొట్టి వారిని బయటకు తీసుకొచ్చారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు వేలిముద్రలు సేకరించారు. ఈ దోపిడీలో ఏడుగురు వరకు పాల్గొని ఉండవచ్చని భావిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. "ఇంతకాలం నమ్మకంగా ఉంటూ చివరకు ఇలా చేస్తారని ఊహించలేదు" అంటూ బాధిత దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. వరుస ఘటనలతో తెలంగాణ ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు.పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచన పైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామి□ ఇచ్చారు.

# పోక్సో కేసులో మహిళాధికారికి ఐదేళ్ల జైలు

2018 జూన్ 26న ఓ విద్యార్థిని పట్ల అదే విద్యాలయంలో మహిళా ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహిళ అసభ్యకరంగా ప్రవర్తించారు.ఈ ఘటనపై అప్పటి మఱ్రిపూడి ఎసఐ శ్రీహరి కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం మహిళా ప్రత్యేక అధికారికి 5 సంవత్సరాల జైలుశిక్ష, రూ.25 వేలు జరిమానా విధించారు. బాధిత విద్యార్థినికి రూ.22 వేలు పరిహారం అందించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చర్యలు చేపట్టాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్,మే13 (నినాదం):**

మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని పూజారెడ్డి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. కాలేజీ హాస్టల్‌లో విద్యార్థిని ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కోదాడకు చెందిన పూజారెడ్డి.. మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని.. బెటర్మెంట్ కోసం పరీక్షకు అప్లై చేసుకుంది. బుధవారం నుంచి ఇంటర్ బెటర్మెంట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా రాత్రి హాస్టల్‌లో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.తోటి విద్యార్థుల గమనించి వెంటనే హాస్టల్ వార్డెన్‌కు తెలియజేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై హాస్టల్ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షల ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న తమ బిడ్డ ఇలా ఆత్మహత్య చేసుకోవడంపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఐదేళ్ల చిన్నారి బిస్తూ గోష్, స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. బుధవారం ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ ఆ చిన్నారి గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఐదో అంతస్తుకు వెళ్తున్న క్రమంలో.. మూడో అంతస్తు వద్ద చిన్నారి జుట్టు లిఫ్ట్ డోర్లలో ఇరుక్కుపోయింది. అది గమనించేలోపే లిఫ్ట్ కదలడంతో.. చిన్నారి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా.. పోలీసులు, హైడ్రా, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన చిన్నారి మృతదేహాన్ని అత్యంత శ్రమతో బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం ఉందా? అనే కోణంలో విచారణ సాగుతోంది. ఐదేళ్ల చిన్నారి కళ్లముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో పలువురు ప్రముఖులు కలిశారు. వీరంతా సిఎంను మర్యాదపూర్వకంగా కలిసారు. లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ రీజినల్ చైర్మన్ రామన్ రఘు , రీజనల్ డైరెక్టర్ జె. వి. రాజగోపాల్ రావు, సైనిక్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ వి□డియా కమ□్యునికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఢిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్`య□జీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

# పశువుల అక్రమ రవాణాపై నిఘా

డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సవి□క్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్`1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్`1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ`1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన', 'ఫిట్ టు స్లాటర' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు వి□రి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలనీ, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ వి డియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

చెన్నై : తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మ జువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయ ఎమఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసవి□క్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు.

# ప్రేమ, పెళ్లి పేరుతో మోసం

ప్రేమిస్తున్నాను అంటూ నమ్మించి.. పెళ్లి పేరుతో కాలయాపన చేస్తూ తప్పించుకు తిరుగుతున్న కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ కుమార్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు . కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా పని చేస్తున్న యువతిని.. పెళ్లి చేసుకుంటానని చెప్పి ప్రేమ పేరుతో మోసం చేసినట్లు కేసు నమోదు కావటంతో.. ఈ నిర్ణయం తీసుకున్నారు ఉన్నతాధికారులు. పూర్తి వివరాల్లోకి వెళితే..2018 బ్యాచ్ ఎస్సై సురేష్ కుమార్.. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న యువతితో పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని చెప్పటంతో.. ఎస్సై సురేష్ కు దగ్గరైంది ఆ మహిళా కానిస్టేబుల్. కొన్నాళ్లుగా పెళ్లి విషయంపై ఒత్తిడి చేస్తుంది. సాకులు చెబుతూ.. పెళ్లిని వాయిదా వేస్తూ వస్తున్నారు ఎస్సై సురేష్ కుమార్. పెళ్లి వాయిదాపై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. వెంటనే పెళ్లి చేసుకోవాలని మహిళా కానిస్టేబుల్ పట్టుబట్టింది. పెళ్లి విషయంలో ఎస్సై సురేష్ కుమార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుండటంతో.. మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. పెళ్లి చేసుకునేది లేదని.. పెళ్లి చేసుకోవటం కుదరదు అని తేల్చి చెప్పారు ఎస్సై సురేష్. ఈ క్రమంలోనే ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసినట్లు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ చేసింది మహిళా కానిస్టేబుల్. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. ఎస్సై సురేష్ ను విచారించేందుకు ప్రయత్నించారు. అతని సెల్ ఫోన్లు స్విచ్చాఫ్ లో ఉండటంతో.. విచారణకు స్పందించకపోవటం.. అందుబాటులో లేకపోవటం వంటి కారణాలతో.. ఎస్సై సురేష్ కుమార్ ను సస్పెండ్ చేశారు ఉన్నతాధికారులు. బాధితురాలు మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఆధారాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాధిత యువతి ఇచ్చిన ఆధారాలతో పోలీస్ ఉన్నతాధికారులు అతణ్ని సస్పెండ్ చేశారు.

# భారత్‌కు ఇంధన కొరత రానివ్వం

ఇంధన సరఫరాకు సంబంధించిన ఒప్పందాలన్నింటినీ నెరవేర్చుతామన్నారు. త్వరలో భారత పర్యటనకు రానున్న లావ్రోవ్ ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత్, రష్యాల మధ్య సంబంధాలు స్నేహంపై ఆధారపడి ఉన్నాయని, వాటి దారులు వేరయ్యే పరిస్థితి ఎప్పటికీ ఉండదని స్పష్టం చేశారు. ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వం. చమురు సరఫరాలో ఆటంకం కలగనివ్వం. భారత అవసరాల దృష్ట్యా గ్యాస్, చమురు, బొగ్గు వంటివి సరఫరా చేస్తూనే ఉంటాం. భారత్`రష్యా బంధాలను బలహీనపరిచేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఇరు దేశాలు అప్రమత్తంగా ఉండాలి. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం కోసం కొత్త పవర్ య□నిట్ల నిర్మాణంలో మా సహకారం కొనసాగుతుంది' అని లావ్రోవ్ తెలిపారు. హిందూ రూసీ భాయ్ భాయ్ అనేది మన సంస్కృతిలో ఒక భాగం. భారతీయ సినిమాలు, రాజ్ కపూర్, టెలివిజన్ సిరీస్‌లకు రష్యాలో ఎంతో ఆదరణ ఉంది. సైనిక సహకారం, ఇంధన సరఫరాలు, ఆర్థిక వ్యవస్థ.. ఇలా ఎన్నో రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధం చాలా దృఢంగా ఉంది. అది ఎప్పటికీ కొనసాగుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

పుదుచ్చేరి :



కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం వి□డియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామి□ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎనఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# 15న ఆధారాలతో విచారణకు వస్తా



ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

**పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరు**

బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (తి)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. గురువారం ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

**భగీరథ్ అబ్‌స్కాండింగ్ పోస్టర్లు..**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి.

**క్రైంలో తెలంగాణ రైజింగ్**

తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోం మంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

**లుకౌట్ నోటీసులు ఇవ్వాలి**

.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆరఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆరఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమ రు ` రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమ రు` రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్టును 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాల మ రు` ర ంగారెడ్డి ప్రాజెక్టుకు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆరఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. లగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆరఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

IN THE COURT OF HON'BLE
JUNIOR CIVIL JUDGE,
RANGA REDDY DISTRICT :
AT HAYATHNAGAR
O.S. No. 260 of 2026

Between:
Bandari Venkatesh and others ...Plaintiffs
AND
All concerned ..Defendants

To,
All Concerned

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of late Bandari Malliah S/o. Mallaiah who died on **27-09-2016** in respect of suit schedule property and the same has been posted on **25-06-2026.** If any person(s) having any objection or claims, they may appear on **25-06-2026 at 10:30 AM** before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

**SCHEDULE PROPERTY**

All that the open land bearing Plot No. 289 in Survey No. 928/3 and 928/4, admeasuring 339 Sq.Yds, situated at Koheda Village, Abdullapurmet Mandal Ranga Reddy District, and **bounded by:** North : 40' wide Road, South : Plot No. 292, 291 and 290, East : 30' wide Road, West: Plot No. 288.

\\ By order of the court \\

**M/S. K. SURENDER REDDY**
**Advocates**
Plot No. 31, Sushma sai Nagar
Vanasthalipuram, Hyderabad
Cell : 9948092567


# రానున్న రోజులు ఆత్మకూరు రూపురేఖలు మారుస్తాను






## జూరాల అదనపు వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి శ్రీహరి

**అమరచింత,మే 13, (నినాదం):** రానున్న రోజులు ఆత్మకూరు రూపురేఖలు మారుస్తానని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా యువజన మత్స్య పారిశ్రామిక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆయన ఆత్మకూరు మండలంలోని జూరాల వద్ద రూ,124 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు బ్రిడ్జి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. జరుగుతున్న పనుల నాణ్యతను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుందని మంత్రి తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల ఆత్మకూర్ మున్సిపాలిటీల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ వర్షాకాలం లోపు పిల్లర్ నిర్మాణాలు పూర్తయి ఏడాది లోపు వంతెన ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. హైదరాబాద్ మీదుగా వయా ఆత్మకూరు, గద్వాల్,రాయచూరు నుండి మంత్రాలయం వరకు దాదాపు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితేఆత్మకూరు ఇకపై రవాణా కనెక్టివిటీ మున్సిపాలిటీ అవుతుందని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు. అనంతరం ఆయన ఆత్మకూరు పట్టణంలో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రికి ఆలయ అర్చకులు కమిటీ చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఆత్మకూరులో అమ్మవారి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనని ఎంతో సంతోషపరిచిందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మార్కెట్ చైర్మన్ రహమతుల్లా డిసిసి కార్యదర్శి తులసి రాజు యాదవ్ కౌన్సిలర్లు సద్దల తులసి వెంకట్ రాములు కోట్ల తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభను గౌరవించడం మంచి సంప్రదాయం

### సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. సిహెచ్.ప్రసాద్



**హైదరాబాద్ ప్రతినిధి, మే 13( నినాదం):** ప్రతిభను గౌరవించడం మంచి సంప్రదాయమని సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. సిహెచ్.ప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం కళాశాల ప్రాంగణంలో ప్రతిభావంతులైన విద్యార్థులు, అధ్యాపకులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మే 11 నుండి 17 వరకు జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా మే 13వ తేదీని విద్యా విజయాల గుర్తింపు దినోత్సవం ప్రతిభగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన ఈ సందర్భంగా విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ.. ప్రతిభను గుర్తించి గౌరవించడం అనేది ఒక మంచి సంప్రదాయమని, ఇది తోటి విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు. తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో ఐఐటి జామ్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన చివరి సంవత్సరం విద్యార్థులను, జాతీయ సమగ్రత శిబిరాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తల్ సైనిక్ క్యాంప్, అడ్వెంచర్, ట్రెకింగ్ క్యాంపులలో పాల్గొని ప్రతిభ చాటిన ఎన్ సిసి క్యాడెట్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ నైన వినోదిని, ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, ప్రొఫెసర్ శంకర్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. అదేవిధంగా, విద్యా పరిశోధన రంగంలో అరుదైన మైలురాయిని చేరుకున్న భౌతికశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ పర్వతాలు కలకొండను కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. ఒకే ఏడాదిలో 50 పరిశోధనా పత్రాలను ప్రచురించినందుకు గాను ఆయనకు శాలువా కప్పి, ప్రశంసా పత్రంతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శాంతి, ఇతర అధ్యాపక బృందం పాల్గొని విజేతలకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలోని రైతులందరు ధాన్యాన్ని సెంటర్లకు తీసుకురండి

### జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 15 కేంద్రాలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ మను చౌదరి వెల్లడి



**మేడ్చల్ కలెక్టరేట్, మే 13 (నినాదం):** మేడ్చల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేయుటకు 15 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదనీ అందులో భాగంగా ఘట్కేసర్ మండలంలో రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఘట్కేసర్ వారి ఆధ్వర్యంలో రవి సీజన్లో వరి ధాన్యం చేయగల కొరకు ఘట్కేసర్ మండలంలో ఐదు కేంద్రాలు ఎదులాబాద్ మాదారం ప్రతాప్ సింగారం అంకుషాపూర్ ఔషపూర్ గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కేంద్రాలలో పాటు మిగతా జిల్లాల్లో కూడా వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబదినవి .ఇప్పటివరకు జిల్లాలో 638 మెట్లు టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగినది. అదేవిధంగా మాదారం ఎదులాబాద్ సెంటర్ల నుండి 223 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగినది ఇది ఈ విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలు వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి సన్నతతో ఉన్నాయి. అన్ని రకాల ఏర్పాట్లు లు సెంటర్లలో ఏర్పాటు చేయబడినది కాబట్టి రైతులందరూ తమ తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని నాణ్యత నాణ్యత ప్రమాణాల మేరకు వరి ధాన్యం సెంటర్లకు తీసుకొని రైతులు రాగలరు. సెంటర్ నిర్వాహకులతో సహకరించగలరని జిల్లా కలెక్టర్ మను చౌదరి వెల్లడించారు.



# ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి






- బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా, చెక్‌పోస్టుల నిర్వహణపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్
- పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో, మే 13 (నినాదం):** బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా, చెక్‌పోస్టుల నిర్వహణపై జిల్లా అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నిర్వహించారు. అలాగే ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, గోవుల అక్రమ రవాణా నివారణ, ధాన్యం కొనుగోలు, ధాన్యం అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ ఇతర శాఖలతో పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 9 చెక్‌పోస్టులను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చెక్‌పోస్టు సిబ్బంది తగు జాగ్రత్తలు పాటిస్తూ.., జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా అధికారులు, సిబ్బంది 24ఠ7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి పశువుల అక్రమ రవాణా జరగడానికి వీలులేదని, అదే విధంగా బక్రీద్ సందర్భంగా వ్యర్థాలను నిర్ణీత ప్రదేశాల్లోని గుంతల్లో మాత్రమే వేయాలని, పరిశుభ్రతకు భంగం కలగకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని ఇతర కారణాలచేత తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టినట్లు ఎస్పీ తెలియజేశారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు, రైతుల ప్రయోజనాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.

# గృహగణన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జోనల్ కమిషనర్






**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) బుధవారం గాజులరామారం సర్కిల్ షాపూర్‌నగర్ వార్డులో పర్యటించి, జనగణన-2027 మొదటి దశలో భాగంగా జరుగుతున్న గృహ గణన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో ముఖాముఖి మాట్లాడి, వివరాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈసారి జనగణన ప్రక్రియ డిజిటల్ పద్ధతిలో జరుగుతున్నందున, మొబైల్ యాప్‌లో ప్రతి ఇంటి నంబరు, కుటుంబ సభ్యుల ప్రాథమిక సమాచారం, గృహ వసతుల వివరాలను ఎక్కడా తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, ప్రభుత్వం నిర్దేశించిన 33 రకాల ప్రశ్నల పై ఎన్యూమరేటర్లకు పూర్తి అవగాహన ఉండాలని, ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధికి, భవిష్యత్తులో ప్రణాళికల రూపకల్పనకు జనగణన ఒక కీలకమైన పునాది అని పేర్కొన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో తమ వివరాలను తామే నమోదు చేసుకున్న (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కుటుంబాల డేటాను సిస్టమ్‌లో ధృవీకరించుకోవాలని, సర్వేను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే సూపర్‌వైజర్లు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా వంద శాతం గణన పూర్తి చేయాలని ఆయన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో చార్జి సెన్సస్ ఆఫీసర్, ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, అడిషనల్ చార్జి సెన్సస్ ఆఫీసర్, ఏ. ఎం. సి ప్రమీల, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) నిఖిల్ రెడ్డి, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుడి పరిస్థితి విషమం...

**మల్కాజిగిరి, మే 13 (నినాదం):** బతుకుదెరువు కోసం వరంగల్ నుంచి వలస వచ్చిన ఆ నిరుపేద కుటుంబానికి శివ సమోసా సెంటర్ శాపంగా మారింది. వ్యాపారి నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని చావుబతుకుల మధ్యకు నెట్టింది. నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుధానగర్ మోడల్ కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ హృదయవిదారక సంఘటన స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది. వరంగల్ జిల్లాకు చెందిన వినోద్ బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి కాకతీయ నగర్‌లో నివాసం



ఉంటున్నాడు. సెంట్రింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 3వ తేదీన పని ముగించుకుని ఇంటికి వెళ్తూ, మోడల్ కాలనీ ఒకటవ వీధి మూల మలుపు వద్ద ఉన్న శివ సమోసా సెంటర్ వద్ద బజ్జీలు కొనేందుకు ఆగాడు. అయితే, సదరు దుకాణదారుడు ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా, నూనె కడాయిని రోడ్డుకు ఆనుకుని బయటే పెట్టి బజ్జీలు వేస్తున్నాడు. దురదృష్టవశాత్తూ, బజ్జీలు తీసుకుంటున్న క్రమంలో వినోద్ ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి పక్కనే ఉన్న మరుగుతున్న నూనె కడాయిపై పడ్డాడని స్థానికులు తెలిపారు. కడాయిలోని వేడి నూనె ఒళ్లంతా చిమ్మడంతో వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో వినోద్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శరీరం అధిక భాగం కాలిపోవడంతో వైద్యులు ఆయనను బర్నింగ్ వార్డుకు తరలించారు. గత పది రోజులుగా వినోద్ అక్కడే మృత్యువుతో పోరాడుతున్నాడు. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ కుటుంబం, ఇంటి పెద్ద పరిస్థితి చూసి కన్నీరుమున్నీరవుతోంది. ఈ ప్రమాదానికి సమోసా సెంటర్ వ్యాపారి నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు. జన సంచారం ఉండే ప్రాంతంలో, అది కూడా మూల మలుపు వద్ద నూనె కడాయిని బయట పెట్టడం ప్రమాదకరమని తెలిసినా యజమాని పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ఇలాంటి అజాగ్రత్త వ్యాపారాల వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయని, తక్షణమే సదరు యజమానిపై కఠిన చర్యలు తీసుకొని షాపును తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. మరో నిరుపేద కుటుంబం రోడ్డున పడకముందే అధికారులు స్పందించి, ఇలాంటి ప్రమాదకర దుకాణాలపై నిఘా ఉంచాలని బాధితుడి బంధువులు వేడుకుంటున్నారు.

# సేవా భావంతోనే మరింత గుర్తింపు..



**మల్కాజిగిరి, మే 13 (నినాదం):** సేవ భావం తోనే సమాజంలో మంచి గుర్తింపుతో పాటు, గౌరవం పెరుగు తుందని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య అన్నారు. నేరేడ్ మెట్ బస్ స్టాప్ వద్ద బుధవారం శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బాల మల్లయ్య మాట్లాడుతూ ట్రస్ట్ సమక్షంలో గోశాల ఏర్పాటు చేశామని, వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, రానున్న కాలంలో కూడా ఇలాగే ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అడ్వైజర్ సేర్ల అనిల్, నారాయణ రెడ్డి, డి రామకృష్ణ, బిర్రు రోహిత్, బిర్రు హర్షిత్, బిర్రు విజయ లక్ష్మి పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India
**కందికల్ బ్రాంచ్**
చిరునామా: డోర్ నెం. 18-5-922/929, లాల్ దర్వాజా బయట, హైదరాబాద్, తెలంగాణ - 500053
ఫోన్ నెం. 91376 32760, ఇ-మెయిల్ ఐడి: Ubin0532762@unionbankofindia.bank.in

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ -8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టము నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందికల్ బ్రాంచ్** (డి.నెం. 18-5-922/929, లాల్‌దర్వాజ బయట, హైదరాబాద్, తెలంగాణ-500053) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: **09.01.2026** ప్రకారము **రుణగ్రహీత శ్రీ కుంచాల బ్రహ్మయ్య, కుంచాల వేణు & కుంచాల సుబ్బమ్మ** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 32,41,313/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై ఒక్క వేల మూడు వందల పదమూడు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **08 మే, 2026న** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 32,41,313/-** మరియు వడ్డీ క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, పీర్జాదిగూడ గ్రామ పరిధి క్రింద ఉన్న సర్వే నెంలు. 149 భాగము మరియు 150 భాగములలో 180 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 15 భాగము మరియు 16 భాగముల పై ఉన్న నివాస గృహము మున్సిపల్ నెం. 17-1-115 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 16 భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 15 భాగము, తూర్పు: ప్లాట్ నెం. 6, పడమర: 25' వెడల్పు రోడ్డు.

**తేది: 08.05.2026** — **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



यूनियन बैंक Union Bank of India
**కందికల్ బ్రాంచ్**
చిరునామా: డోర్ నెం. 18-5-922/929, లాల్ దర్వాజా బయట, హైదరాబాద్, తెలంగాణ - 500053
ఫోన్ నెం. 91376 32760, ఇ-మెయిల్ ఐడి: Ubin0532762@unionbankofindia.bank.in

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ -8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టము నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందికల్ బ్రాంచ్** (డి.నెం. 18-5-922/929, లాల్‌దర్వాజ బయట, హైదరాబాద్, తెలంగాణ-500053) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: **04.03.2026** ప్రకారము **రుణగ్రహీత శ్రీ వి వి వి సత్యనారాయణ & శ్రీమతి వసంత లక్ష్మి** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 63,68,157.08 (రూపాయలు అరవై మూడు లక్షల అరవై ఎనిమిది వేల నూట యాభై ఏడు మరియు పైసలు ఎనిమిది మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **08 మే, 2026న** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 63,68,157.08** మరియు వడ్డీ క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

జిహెచ్ఎంసి పరిధిలోని ఉప్పల్ సర్కిల్, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ కలాన్ గ్రా॥ మరియు మం॥, లక్ష్మీనారాయణ నగర్ వద్ద సర్వే నెం. 550లో 167 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 7 & 8 భాగములలో ఉన్న నివాస ఇంటి నెం. 24-95/2 యావదాస్తి. **సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 8, పడమర: ప్లాట్ నెం. 6.

**తేది: 08.05.2026** — **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్** — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**


# కళ్యాణలక్ష్మీ చెక్కు అందజేత



**కొడంగల్, మే13(నినాదం):** కొడంగల్ మండల పరిధిలోని పలుగురాళ్ళ తాండకు చెందిన లబ్ధిదారులకు తాండ సర్పంచ్ విస్లావత్ మోతీలాల్ కళ్యాణ లక్ష్మీ చెక్కు ను అందజేశారు. ఈకార్యక్రమంలో జిపిఓ వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్-2026 పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష



**సంగారెడ్డి బ్యూరో, మే 13 (నినాదం):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ, వెటర్నరీ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్-2026 పరీక్షకు ప్రశాంతంగా ముగిసిందని సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. జానకి దేవి తెలిపారు. 13వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణం మరియు జోగిపేట్‌లో ఏర్పాటు చేసిన మొత్తం 6 పరీక్ష కేంద్రాలలో 2,068 మంది విద్యార్థులు. హాజరవ్వాల్సింది ఉండగా విద్యార్థులు 1897. హాజరయ్యారు. 171. మంది ఆబ్సెంట్ కావడం జరిగిందని, నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆమె తెలిపారు.

## మల్కాజిగిరి ఎంపీ నిధులతో నూతన బోర్వెల్ పనులు

### మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, మే 13 (నినాదం):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో, దాదాపు 5 లక్షల రూపాయల ఎం.పి నిధులతో ఓల్డ్ మల్కాజిగిరి వైకుంఠం షాప్ వద్ద నూతన బోరెవెల్ పనులను మాజీ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ పంచాయతీ శాఖ వారి ఆధ్వర్యంలో చెప్పట్టడం జరిగిందన్నారు. అనంతరం స్థానికులు గత 15 ఏళ్లుగా వున్న సమస్యను పరిష్కరించిన శ్రవణ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అరుణ, లక్ష్మి, దీప్తి, సునీల్, జైకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# బరువు తగ్గడం ఇక చిటికెలో పని..!

## ఉదయాన్నే ఈ డ్రింక్ తాగితే నెలలో ఊహించని రిజల్ట్..

**నిమ్మ తేనె మ్యాజిక్ :**

ఈ డ్రింక్ తాగగానే అది శరీరంలోని వివిధ వ్యవస్థలపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. నిమ్మరసం, తేనె కలయిక శరీర ఉష్ణోగ్రతను స్వల్పంగా ప్రభావితం చేసి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల విశ్రాంతి సమయంలో కూడా మీ శరీరం ఎక్కువ కేలరీలను కరిగిస్తుంది. నిమ్మకాయలో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ ఆకలిని నియంత్రించడమే కాకుండా శరీరంలో నిల్వ ఉన్న కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. రాత్రంతా శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను, విషపదార్థాలను బయటకు పంపడంలో లివర్‌కు ఈ పానీయం తోడ్పడుతుంది.

బోనస్ ప్రయోజనాలు: ఈ అలవాటు వల్ల కేవలం కిలోలు తగ్గడమే కాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చేకూరుతాయి. నిమ్మకాయలోని విటమిన్ సి, తేనెలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. దీనివల్ల మొటిమలు తగ్గి, చర్మం సహజంగా కాంతివంతంగా మారుతుంది. ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల పేగుల కదలికలు మెరుగుపడి, మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి రోగాలతో పోరాడే శక్తిని అందిస్తాయి.

సరైన పద్ధతి: చాలా మంది వేడి నీళ్లలో నిమ్మరసం కలిపి తాగుతుంటారు, కానీ అది తప్పు. నీటిని గోరువెచ్చగా మాత్రమే ఉంచాలి. మరీ వేడిగా ఉంటే తేనెలోని ఔషధ గుణాలు నశిస్తాయి. వీలైనంత వరకు కల్తీ లేని, స్వచ్ఛమైన సేంద్రియ తేనెను వాడండి. చక్కెర కలిపిన తేనె వల్ల ప్రయోజనం ఉండదు. అర చెక్క నిమ్మరసం సరిపోతుంది. మరీ ఎక్కువగా వాడితే పంటి



ఎనామిల్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. గటగటా తాగేయకుండా చిన్న చిన్న గుటకలతో తాగడం వల్ల లాలాజలంతో కలిసి అది జీర్ణక్రియకు మరింత బాగా సహాయపడుతుంది.

మీ జీవనశైలిలో చేయాల్సిన మార్పులు: కేవలం ఈ పానీయం తాగి కూర్చుంటే ఫలితం ఆశించిన స్థాయిలో ఉండదు. దీనికి తోడుగా 30 నిమిషాల పాటు వాకింగ్ లేదా జిమ్, యోగా వంటివి చేయాలి. జంక్ ఫుడ్, చక్కెర పదార్థాలను తగ్గించి.. పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యత ఇవ్వండి. రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగడం వల్ల మెటబాలిజం స్థిరంగా ఉంటుంది.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి: నిమ్మరసంలోని ఎసిడిటీ వల్ల పళ్లు సెన్సిటివ్‌గా మారే అవకాశం ఉంది. తాగిన తర్వాత నోటిని మామూలు నీటితో పుక్కిలించడం మంచిది. అల్సర్లు లేదా తీవ్రమైన ఎసిడిటీ ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మరసం తీసుకోకూడదు. తేనెలో సహజ చక్కెరలు ఉంటాయి కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా మేరకే దీనిని తీసుకోవాలి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదు

### నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
### రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

**గద్వాల బ్యూరో మే 13 (నినాదం):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం తగదని, రిజిస్టర్లు, ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ధరూర్ మండలం మార్లబీడులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం, ప్యాడీ లోడ్లు వెళ్లినా ఎంట్రీలు నమోదు చేయకపోవడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో రైతుల వివరాలు, వాహనాల సమాచారం, ధాన్యం రాకపోకల వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్ నిర్లక్ష్యంగా నిర్వహించడం తీవ్ర తప్పిదమని పేర్కొన్నారు. కేంద్రంలో ప్యాడీ క్లీనర్ లేకపోవడంపై కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్యాడీ శుభ్రపరచకుండా మిల్లులకు పంపితే రైతులకు నష్టం జరుగుతుందని, మిల్లర్లు కూడా అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. శుభ్రపరిచిన ధాన్యమే మిల్లులకు పంపించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుపై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈఓలు కేవలం తేమ శాతం పరిశీలించి వెళ్లిపోవడం సరికాదని, సెంటర్‌లోకి వచ్చే మరియు బయటకు వెళ్లే ధాన్యాన్ని పర్యవేక్షించడం, రిజిస్టర్లు పరిశీలించడం వారి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయ శాఖ



పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పర్యవేక్షణ లోపాలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్యాబ్ ఎంట్రీలు చేయకుండా ధాన్యం తరలించడం వల్ల రైతులకు చెల్లింపుల్లో సమస్యలు వస్తాయన్నారు. ప్రతి లోడ్‌కు వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంలో మహిళా సంఘ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ, కేంద్ర నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని కొందరు రైతులు అధిక ధరల కోసం ప్రైవేటుగా ఇతర ప్రాంతా లకు ధాన్యం తరలిస్తున్న విషయాన్ని కూడా సమీక్షించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సమర్థంగా పనిచేస్తే రైతులు బయటకు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, తహసిలార్ నందిని, ఏఈఓ రోహిత్, తదితరులున్నారు.

### అరటిపండు తిన్న వెంటనే
# నీళ్లు తాగుతున్నారా?



**ఏవైనా పండ్లు తిన్న వెంటనే నీళ్లను తాగడం మంచిదేనా? అంటే కాదని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. కానీ, దీనిని తిన్న వెంటనే నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అరటిపండు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల కలిగే అనర్థాలేంటో ఇప్పుడు చూద్దాం..**



అరటిపండులో పీచు పదార్థం (ఫైబర్) అధికంగా ఉంటుంది. ఇది తిన్న వెంటనే నీరు తాగడం వల్ల శరీరంలోని జీర్ణ రసాలు పలచబడి, జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల ఆహారం సరిగ్గా అరగక కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. అరటిపండు, నీరు కలిసినప్పుడు కడుపులో గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల కడుపు ఉబ్బరం (దశ్రీశీఖఅఅస్త), కడుపులో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు ఎదురవుతాయి. అరటిపండు తిని నీళ్లను తాగితే మన జీర్ణ వ్యవస్థ పాడవుతుంది. అరటిపండు తిన్న తర్వాత నీళ్లను తాగడం వల్ల టాక్సిక్ ఎఫెక్ట్ కూడా వచ్చే ప్రమాదం ఉంది.

ఆయుర్వేదం ప్రకారం, అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం వల్ల శరీరంలో శ్లేష్మం (వీబఎఙం) పెరుగుతుంది. ఇది గొంతులో ఇన్‌ఫెక్షన్, దగ్గు, జలుబు వంటి శ్వాసకోస సమస్యలకు దారితీస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా జరగకపోతే, పండులోని పోషకాలను శరీరం పూర్తిగా గ్రహించలేదు. తద్వారా మీరు పండు తిన్నా దాని పూర్తి ప్రయోజనం శరీరానికి అందదు.

**సరైన సమయం ఏది?:**
ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏదైనా పండు తిన్న తర్వాత కనీసం 30 నుండి 45 నిమిషాల వరకు నీరు తాగకూడదు. ఈ విరామం వల్ల శరీరం ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేసుకునే అవకాశం ఉంటుంది. అరటిపండు తిన్న తర్వాత కొంచెం సమయం వేచి ఉండి, ఆపై సాధారణ ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీటిని తాగడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.



### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..
# గోల్డ్ స్మగ్లింగ్ పెరుగుతుందంటున్న నిపుణులు!

**భారతదేశంలో బంగారం, వెండి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం భారీగా సుంకాలను పెంచిన నిర్ణయం దేశవ్యాప్తంగా జువెలరీ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారితీసింది.**

ఇప్పటివరకు 6 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 15 శాతానికి పెంచడంతో బంగారం ధరలు మరింత పెరిగే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల ఒకవైపు విదేశీ మారక నిల్వలను కాపాడుకోవచ్చని ప్రభుత్వం భావిస్తుండగా, మరోవైపు స్మగ్లింగ్, గ్రే మార్కెట్ పెరిగే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (+జీజ) ఛైర్మన్ రాజేష్ రోక్డే మాట్లాడుతూ.. భారీ పన్నులు అక్రమ బంగారం దిగుమతులకు ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంది. ఇది సమాంతర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రమాదం ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. కస్టమ్స్ డ్యూటీ, జీఎస్టీ, వ్యవసాయ సెస్



కలిపి ప్రతి 10 గ్రాముల బంగారంపై పన్ను భారం సుమారు రూ.27 వేల వరకు చేరే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ హెడ్ అనింద్య బెనర్జీ ఈ ధరల పెరుగుదలను పన్ను ప్రభావంతో జరిగిన ధరల పునఃసమీకరణగా అభివర్ణించారు. ఇది బంగారం డిమాండ్ వల్ల వచ్చిన ర్యాలీ కాదని, ప్రభుత్వ విధాన మార్పుల ప్రభావమేనని తెలిపారు. ఇకపై భారత మార్కెట్లో బంగారం ధరలు అంతర్జాతీయ ధరలు, డాలర్-రూపాయి మారకపు విలువ ఆధారంగా కదిలే అవకాశముందని పేర్కొన్నారు.
ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం విదేశీ మారక నిల్వలపై పడుతున్న ఒత్తిడి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత బంగారం దిగుమతులు 24 శాతం పెరిగి 71.98 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల, రూపాయి బలహీనత కూడా ప్రభుత్వ ఆందోళనకు కారణమయ్యాయి. సెంకో గోల్డ్ ఆ డైమండ్స్ సీఈఓ సువంకర్ సేన్ అభిప్రాయం ప్రకారం పెరిగిన ధరల కారణంగా బంగారు ఆభరణాల అమ్మకాలు 10-15 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అయితే వినియోగదారులు తక్కువ బరువున్న ఆభరణాల వైపు మొగ్గు చూపవచ్చని ఆయన తెలిపారు.

# ఐరోపా సముద్రగర్భ సేవల్లోకి అదానీ పోర్ట్స్

ఐరోపాలో ప్రత్యేకమైన సముద్రగర్భ-తీరప్రాంత సేవల (స్పెషలైజ్ సబ్‌సీ, ఆఫ్‌షోర్ సర్వీసెస్) విపణిలోకి అడుగుపెట్టేందుకు అదానీ పోర్ట్స్ సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం అమెరికాకు చెందిన ఇంజినీరింగ్ దిగ్గజం ఓషియనీరింగ్ ఇంటర్నేషనల్‌తో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఏపీసెజ్)కు చెందిన మెరైన్ ప్లాట్‌ఫామ్ 'ఆస్ట్రో ఆఫ్‌షోర్' భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి 200 నౌకలతో అంతర్జాతీయ మెరైన్ ఫ్లీట్ ఏర్పాటు చేయడానికి, రూ.13,000 కోట్లు కేటాయించాలని అదానీ పోర్ట్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆఫ్‌షోర్, మెరైన్ వ్యాపార పోర్ట్‌ఫోలియో ద్వారా 2030-31 నాటికి రూ.6000 కోట్ల ఆదాయం ఆర్జించాలన్నది కంపెనీ ప్రణాళిక. ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్, అండర్ వాటర్ ఇంజినీరింగ్, డీప్ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సేవలను అందించే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మెరైన్ ప్లాట్‌ఫామ్‌ల్లో ఒకటిగా ఎదగాలని ఏపీసెజ్ లక్ష్యంగా పెట్టుకుంది.

**నౌకల కొనుగోలు, సామర్థ్యాలు ఇలా:**
ఈ విస్తరణలో భాగంగా ఎస్‌ర్జీ సవన్నా



అనే 97 మీటర్ల బహుళ ప్రాయోజిత నౌకను దుబాయ్ కేంద్రంగా పనిచేసే ఆస్ట్రో ఆఫ్‌షోర్ కొనుగోలు చేసింది. దీనికి 'ఆస్ట్రో అట్లాస్' అని పేరు పెట్టనున్నారు. 2021లో నిర్మించిన ఈ నౌక సముద్ర నీటిలో 3000 మీటర్ల కంటే ఎక్కువ లోతులో పనిచేయగలదు. ఇందులో 150 టన్నుల సబ్‌సీ క్రేన్, 100 మంది సిబ్బందికి వసతి సదుపాయాలు ఉన్నాయి. ఇది అల్ట్రా-డీప్ వాటర్ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల్లో సముద్ర గర్భ నిర్మాణాలు, కేబుల్ వేయడం, పైప్‌లైన్ ఇన్‌స్టలేషన్ పనులు చేపడుతుంది.

నినాదం మార్కెట్

### భారతి ఎయిర్‌టెల్
# లిమిటెడ్ క్యూ4 ఫలితాలు:
### ఆదాయం 15.7% వృద్ధి

**హైదరాబాద్ మే 13 (నినాదం ) :**
భారతీ ఎయిర్‌టెల్ 2025-26 ఆర్థిక సంవత్సరం నాల్గో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.55,383 కోట్లకు చేరుకుని గత ఏడాదితో పోలిస్తే 15.7% వృద్ధి నమోదు చేసింది. నికర లాభం రూ.7,245 కోట్లుగా నమోదైంది. భారత్ వ్యాపార ఆదాయం రూ.39,566 కోట్లకు చేరగా, మొబైల్ ఏ ఆర్ పి యూ రూ.257కు పెరిగింది. హోమ్స్ వ్యాపారం 37.3% వృద్ధితో 11.35 లక్షల కొత్త వినియోగదారులను చేర్చుకుంది. ఆఫ్రికా వ్యాపారం కూడా బలమైన వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ ఈ త్రైమాసికంలో రూ.16,066 కోట్ల క్యాపెక్స్ పెట్టుబడులు పెట్టింది. 5జీ విస్తరణ, ఫైబర్ నెట్‌వర్క్, డేటా సెంటర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి షేర్‌కు రూ.24 తుది డివిడెండ్‌ను బోర్డు సిఫార్సు చేసింది.

### చరిత్రలోనే అత్యంత
# కనిష్ఠానికి రూపాయి..
### డాలర్‌తో పోలిస్తే 95.80 వద్ద ట్రేడ్

**భారత కరెన్సీ రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా ట్రేడింగ్ చరిత్రలోనే భారీ పతనాన్ని మూటగట్టుకుంది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మొదటిసారిగా 95.80 స్థాయికి పడిపోయి సరికొత్త రికార్డు స్థాయి కనిష్ఠాన్ని తాకింది. దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడమే ఈ పతనానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారంపై దిగుమతి సుంకం పెంచినా ఊరట దక్కలేదు.**

దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు తమ నిధులను నిరంతరంగా వెనక్కి తీసుకోవడం రూపాయిపై ఒత్తిడిని పెంచింది. అదేవిధంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇతర ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ బలోపేతం కావడం రూపాయి విలువను దెబ్బతీసింది. గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న





అస్థిరత కారణంగా ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే డాలర్ వైపు మొగ్గు చూపుతున్నారు. రూపాయి విలువ ఇంతటి కనిష్ఠ స్థాయికి పడిపోవడం వల్ల దిగుమతులు మరింత ప్రియం కానున్నాయి. ఈ ప్రభావంతో దేశీయంగా నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని బిజినెస్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# రూ.15 లక్షల శాలరీ ఉన్నా జీరో ట్యాక్స్..
### కొత్త పన్ను విధానంలో ఈ ట్రిక్స్ తెలుసుకోండి..!

**సాధారణంగా కొత్త పన్ను విధానంలో మినహాయింపులు తక్కువగా ఉంటాయని చాలామంది భావిస్తారు. కానీ, నిబంధనలను సరిగ్గా అర్థం చేసుకుంటే ఏడాదికి రూ.15 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు కూడా సరైన ప్లానింగ్‌తో ఒక్క రూపాయి కూడా పన్ను కట్టాల్సిన అవసరం లేదు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం.**

ఇది కూడా : రాఖశ్రీజవతీ్రాతీఅఎవ: దిమ్మదిరిగే షాకిచ్చిన సిల్వర్ ధర.. రూ.55 వేలు పెరిగిన వెండి.. ప్రస్తుతం ఎంతంటే..!

**1. స్టాండర్డ్ డిడక్షన్**
కొత్త పన్ను విధానంలో వేతన జీవులకు ప్రభుత్వం రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్‌ను కల్పిస్తోంది. అంటే మీ మొత్తం ఆదాయం నుండి నేరుగా ఈ మొత్తాన్ని తగ్గించి పన్ను లెక్కిస్తారు.



**2. అలవెన్సులు**
కొత్త పన్ను విధానంలో పాత పద్ధతిలో లాగా సెక్షన్ 80C లేదా HRA మినహాయింపులు ఉండవు. కానీ, కొన్ని రకాల అలవెన్సుల ద్వారా పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చు:

**గ్రాట్యుటీ :** ఒక కంపెనీలో 5 ఏళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగికి వచ్చే గ్రాట్యుటీపై రూ. 25 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది.

**లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ :** పదవీ విరమణ సమయంలో పొందే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై రూ. 25 లక్షల వరకు మినహాయింపు లభిస్తుంది.

**ఎన్పీఎస్ :**
యజమాని (Employer) MT NPS ఖాతాలో జమ చేసే మొత్తం (బేసిక్ శాలరీలో 10% లేదా 14% వరకు) పన్ను పరిధి లోకి రాదు.

**ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్:**
దివ్యాంగులకు నెలకు రూ. 3,200 వరకు రవాణా ఖర్చులపై మినహాయింపు ఉంటుంది.

**3. ఆఫీస్ ఖర్చుల రీయింబర్స్‌మెంట్ ఆఫీస్ పని నిమిత్తం మీరు చేసే కొన్ని ఖర్చులపై పన్ను మినహాయింపు పొందవచ్చు:**

కన్వేయన్స్ అలవెన్స్: ఆఫీస్ పని మీద ప్రయాణించినప్పుడు అయ్యే ఖర్చు.

**డైలీ అలవెన్స్:**
ఆఫీస్ పని మీద బయట ప్రాంతాలకు వెళ్లినప్పుడు అయ్యే ఖర్చు.

**హెల్పర్ అలవెన్స్:**
విధుల్లో భాగంగా హెల్పర్‌ను నియమించుకుంటే దానికి అయ్యే ఖర్చు. 4. పన్ను రాయితీ
కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంఉన్నవారికి ప్రభుత్వం పూర్తి పన్ను రాయితీని ఇస్తోంది. అంటే పైన పేర్కొన్న అలవెన్సులు, ఎన్పీఎస్ కంట్రిబ్యూషన్, స్టాండర్డ్ డిడక్షన్స్ పోను మీ ఆదాయం రూ. 12 లక్షల లోపు ఉంటే, మీరు పన్ను చెల్లించక్కర్లేదు.

### స్వల్ప లాభాల్లో
# ముగిసిన సూచీలు..
### రూపాయి మరింత పతనం



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆరంభ నష్టాల నుంచి గట్టెక్కాయి. మెటల్, ఆయిల్, గ్యాస్ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. నిఫ్టీ 23,400 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. ఓ దశలో రూ.95.80 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది.

సెన్సెక్స్ ఉదయం 74,439.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,559.24) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 74,134.48-75,191.57 మధ్య దాదాపు వెయ్యి పాయింట్ల మేర కదలాడిన సూచీ.. చివరకు 49.74 పాయింట్ల లాభంతో 74,608.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 33.05 పాయింట్ల లాభంతో 23,412.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.71గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్‌ఫార్మా, టెక్‌మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 4701 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయం పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**అల్వాల్, మే 13 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని అల్వాల్ హిల్స్ రోడ్ నెం.11, పాకాల కుంట వద్ద ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయం పునర్నిర్మాణ ప్రత్యేక భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. పాల్గొని భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తవాలని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాలు ఆధ్యాత్మికతకు కేంద్రాలుగా నిలుస్తామర్రి ప్రజల విశ్వాసాలను పరిరక్షించే దిశగా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మటి నాగులు యాదవ్, మల్లేష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లీ పరమేష్, శరణ్ గిరి, సర్వేశ్ యాదవ్, స్థానిక కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి ఆలయ పునః నిర్మాణానికి స్పీకర్ భూమిపూజ



**వికారాబాద్ మే 13 (నినాదం):** జిల్లా పరిధిలోని మర్పల్లి మండలం కోట్‌మర్పల్లి గ్రామంలో మల్లన్న స్వామీ ఆలయం పునఃనిర్మాణానికి బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ భూమి పూజచేశారు. గతంలో ఇదేస్థలంలో పురాతన ఆలయం ఉంది అదే స్థలంలో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని అత్యంత నిష్ఠతో నిర్వహించారు. ఏలాంటి అవాంతరాలు లేకుండా ఆలయ నిర్మాణం సాగాలని ఈ సందర్భంగా స్పీకర్ ఆకాక్షించారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన స్థానిక నాయకులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### తోట లక్ష్మి కాంత్ రెడ్డి



**అల్వాల్, మే 13 (నినాదం):** అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోట లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. బుధవారం193 డివిజన్ వెస్ట్ వెంకటాపురం లో నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రైన్ పనులను అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని అధికారులను కోరారు కాలని వాసులతో కలిసి సీనియర్ నాయకులు కేబుల్ శేఖర్ నిమ్మ అశోక్ రెడ్డి, సూర్యకిరణ్, దేవేందర్, శ్రీనివాస్ గౌడ్, శివ శ్రీనివాస్ గౌడ్ ,వెంకట్ సుధాకర్ రెడ్డి తిమ్మారెడ్డి, బలవంత రెడ్డి, వీనస్ మేరీ, బబిత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

### అక్రమ రవాణాపై నిఘా చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్



**వికారాబాద్, మే 23(నినాదం ):** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడానికి శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం గ్రామం వద్ద, అలాగే ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆమె పలు కీలక సూచనలు చేశారు. తనిఖీల్లో భాగంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలి. ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు.

ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్.ఐ రాఘవేందర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో పాఠశాల విద్యార్థుల కోసం

# యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్

**పటాన్చెరు, మే 13(నినాదం):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం మూడు రోజుల యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్ (వైఎల్పీ) స్టార్టప్ బూట్ క్యాంపును నిర్వహించనుంది. ఈ కార్యక్రమం అనుభవపూర్వక, కార్యాచరణ-ఆధారిత అభ్యాసం ద్వారా యువ అభ్యాసకులలో వ్యవస్థాపక ఆలోచనా విధానం, సృజనాత్మకత, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొనేవారు ఆరు వేల రూపాయలతో పాటు జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది. వైఎల్పీ ఒక ప్రాక్టికల్, పూర్తిగా లీనమయ్యే బ్యాట్ క్యాంపు. ఇది విద్యార్థులకు అవకాశాలను గుర్తించడం, వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వ్యవస్థాపకుల వలె పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటం ద్వారా, వారికి వ్యవస్థాపకత యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది. సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి భిన్నంగా, ఈ కార్యక్రమం బృంద ఆధారితమైన, ముఖాముఖిగా కొనసాగి, ఆచరణాత్మక అనుభవంపై దృష్టి పెడుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భవిష్యత్ విజయానికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, భావప్రకటన, దృఢత్వం, ఆవిష్కరణ వంటి లక్షణాలు అత్యవసరం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రారంభ దశలోనే ఆయా నైపుణ్యాలను సమకూర్చి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా, మార్పు తీసుకువచ్చే వారిగా తీర్చిదిద్దేలా రూపొందించారు. ఈ మూడు రోజుల బ్యాట్ క్యాంపులో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, వ్యాపార నమూనాలు, వినియోగదారులను అర్థం చేసుకోవడం, స్టార్టప్ ఆలోచనను అభివృద్ధి చేయడం, కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, పిచింగ్ టెక్నిక్ లను వివరించే ఒక క్రమబద్ధమైన పాఠ్యప్రణాళికతో సాగనుంది.



తొలి రోజున, విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం, వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, బృంద ఏర్పాటు, ఆలోచనల మథనం వంటి అంశాలపై జరిగే సెషన్ల ద్వారా 'వ్యవస్థాపకుడిగా యోచించడం' నేర్చుకుంటారు. 'మీ ఆలోచనను రూపొందించుకోండి' శీర్షికన జరిగే రెండవ రోజు సెషన్, వ్యాపార నమూనాలను అర్థం చేసుకోవడం, వినియోగదారుల అవసరాలు, స్టార్టప్ ఆలోచనలను మెరుగుపరచడం, ఒక సరళమైన స్టార్టప్ కాన్వాస్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఇక మూడవ రోజు, 'ఆత్మవిశ్వాసంతో ఏర్పాటు చేయండి' అనే కార్యక్రమంలో పాల్గొనేవారికి కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, ప్రశ్నలను ఎదుర్కోవడం, 'షార్క్ ట్యాంక్'-శైలి పిచ్ సెషన్లో ఒక ప్యానెల్ ముందు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు వ్యవస్థాపక మనస్తత్వం, మెరుగైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, జట్టు కృషి, సహకార నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగంలో ఆత్మవిశ్వాసం, ఇంకా బూట్ క్యాంప్ సమయంలో అభివృద్ధి చేసిన ఒక క్రమబద్ధమైన స్టార్టప్ ఆలోచనను పొందుతారు. అలాగే దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు గీతం వీడీసీని నుంచి ఒక ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందుకుంటారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, వ్యాపారం, సృజనాత్మక సమస్య పరిష్కారం, నాయకత్వం, భావప్రకటనా నైపుణ్యాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుంది. అంతే కాకుండా, ఇది యువ అభ్యాసకులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ జీవితంపై విలువైన అవగాహనను, గీతం వీడీసీతో అనుబంధం ఉన్న నిపుణుల నుంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం వీడీసీ ఉప సంచాలకుడు మహేష్ వారియర్ o91 9036217587ను, లేదా mvarier@gitam.edu కు ఈ-మెయిల్ చేయడం ద్వారా గానీ సంప్రదించవచ్చు.

## ప్రజలకు తాగునీటి సరఫరాను సక్రమంగా అందించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం



**మల్కాజిగిరిగిరి, మే13 (నినాదం):** కొత్త నీటి ప్రతిపాదిక విధానం, బల్క్ వాటర్ సప్లై, వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సరఫరాను అంతరాయం లేకుండా సక్రమంగా అందించెందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌతమ్ నగర్ ఆర్.యు.బి నిర్మాణ పనుల సందర్భంగా ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం రమణ, మేనేజర్ నవీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, సంజీవరావు, హనుమాన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయిలో మెరవడం గర్వకారణం

### ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని

### ఘనంగా నియోజకవర్గ స్థాయి విద్యా సమ్మేళనం



**దుబ్బాక, మే 13 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు దుబ్బాక నియోజకవర్గ స్థాయి విద్యా సమ్మేళనం మండల రెవెన్యూ కార్యాలయ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దుబ్బాక బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. భవాని మాట్లాడుతూ, తమ కళాశాల విద్యార్థులు విద్యా రంగంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తుండటం ఆనందకరమని తెలిపారు. కళాశాల నుంచి మూడు జిజ్ఞాస ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అలాగే తెలంగాణ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలలో పలువురు విద్యార్థులు పీజీ సీట్లు సాధించడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. ప్రఖ్యాత అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ అందించే స్కాలర్‌షిప్‌కు కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ఒక్కో విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.30 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. అదేవిధంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం మరో గొప్ప విజయమని పేర్కొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో తాగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు

### వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**ఆమనగల్లు, మే13(నినాదం):** ప్రతి గిరిజన తండాకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం తాగునీటి శుద్ధి కేంద్రాలను నెలకొల్పుతున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గనుగుమార్ల తండాలో రూ.1.50లక్షలతో ఏర్పాటు చేసిన తాగినీటి శుద్ధి కేంద్రాన్ని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, సర్పంచ్ సేవ్య నాయక్, ఉప సర్పంచి జర్పుల లక్పతి నాయక్ తో కలిసి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రతి తండాకు మౌలిక వసతులు అందాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. కానుగుబాయితండాలో దేవాలయ అభివృద్ధి కోసం సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు

### జాబ్ ఆఫర్ లెటర్ల ప్రదానం

### గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు



**సంగారెడ్డిబ్యూరో , మే 13 (నినాదం ):** పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పిపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు జాబ్ ఆఫర్ లెటర్లను ప్రదానం చేసినట్లు తెలిపారు. సంగారెడ్డి బ్రుందావన్ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ్ ధూబే, కారిడార్ మేనేజర్ నాగరాజు, పిపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, ప్రాజెక్ట్ హెడ్ సురేష్ రెడ్డి, సెంటర్ హెడ్ నవీన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. శిక్షణార్థులకు సాంకేతిక మరియు ప్రాయోగిక నైపుణ్యాలను అందించిన ట్రైనర్లు ప్రశాంత్, హారికలను ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పొందిన యువత తమ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. డెక్కన్ టోల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్, సెకుర గ్రూప్ మరియు పిపల్ ట్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. త్వరలో కొత్త మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించబడతాయని, శిక్షణ అనంతరం ఉద్యోగ నియామకాల కోసం జాబ్ మేళా కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, ఎస్సెస్సీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో బ్రుందావన్ కాలనీ, సంగారెడ్డిలోని పిపల్ ట్రీ ఫౌండేషన్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

# రక్షణ వలయం ఏర్పాటుపై ఫిర్యాదు



**వికారాబాద్, మే 13(నినాదం):** వికారాబాద్ జిల్లా, మోమిన్ పేట మండలం పరిధిలోని కాస్లాబాద్ గ్రామం గ్రామ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతుల కథనం వివరాల ప్రకారం, అమరేందర్ రెడ్డి కొన్ని సంవత్సరాల క్రితం సర్వే నంబర్లు 48, 49, 50, 51, 52, 72లలో సుమారు 150 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అనంతరం గత 5 సంవత్సరాలుగా తాను కొనుగోలు చేసిన భూములతో పాటు గ్రామ రైతులకు చెందిన భూములను, ప్రభుత్వ అసైన్డ్ భూములను కూడా కలుపుకొని భారీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పెద్ద గేటు నిర్మించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫెన్సింగ్ కారణంగా సుమారు 50 నుండి 60 మంది రైతులు తమ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు తెలిపారు. గత ఐదారు సంవత్సరాలలో మూడు సార్లు మండల సర్వేయర్లు వచ్చి సర్వే నిర్వహించినప్పటికీ రైతులకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ పేరుతో భూములు కొనుగోలు చేసి వివిధ రకాల పండ్ల తోటలను అభివృద్ధి చేస్తున్నారని, వాటి రక్షణ పేరుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని స్థానికులు చెబుతున్నారు. అయితే గ్రామంలో గత 100 సంవత్సరాలుగా ఉపయోగంలో ఉన్న టేకులపల్లి మల్లన్న టెంపుల్ వెళ్లే రహదారిని కూడా మూసివేసి గేటు ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలకు, రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా, ఫెన్సింగ్ లోపల సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కలుపుకొని తోట అభివృద్ధి చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులు పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కావున సంబంధిత రెవెన్యూ, సర్వే జిల్లా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి భూ సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ రైతులకు న్యాయం చేయాలని కాస్లాబాద్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చివరి గింజ వరకు కొంటాం

### రైతన్నలు అధైర్య పడొద్దు..

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, అసిస్టెంట్ రిజిస్టర్ ఆంజనేయులు



**ఆమనగల్లు, మే 13(నినాదం):** రైతులెవ్వరు అధైర్య పడొద్దు చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం ఆమనగల్ మార్కెట్ యార్డు ఆవరణలో సింగల్ విండో పాలకవర్గం తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల యజమానులు రైతులు ట్రాన్స్ పోర్ట్ వారితో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తేమశాతంతో కూడిన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి క్వింటాలు కు సన్న రకం మద్దతు ధర రూ, 2389, దొడ్డు రకం రూ. 2369 మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రూపాయల 500 బోనస్ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం అధికారులను ఆయన ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ప్రాథమిక సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ బి ఆంజనేయులు, సీనియర్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, సీఈవో పద్మాకర్ రెడ్డి, సిబ్బంది దేవేందర్, ఏ ఈ ఓ బాలకృష్ణ, మీనాక్షి, రైతులు లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, గాజుల మల్లయ్య, నాయకులు సతీష్, జంతుక కిరణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోనే సుఖసంతోషాలు

### బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి



**జవహర్‌నగర్, మే 13(నినాదం):** భక్తిశ్రద్ధలతోనే సుఖసంతోషాలు కలుగుతాయని, శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కీసర సర్కిల్ చంద్రపురికాలనీ డివిజన్లోని బృందావన్ కాలనీలోని దేవాలయంలో లింగ పునప్రతిష్టాపన, ధ్వజస్థంభోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ చామకూర మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణను బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప నిర్వహించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు రాజశేఖర్, ప్రసాద్ భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం నిర్మాణమెప్పుడో.?

### తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

### పట్టించుకోని అధికారులు



**చేర్యాల, మే 13 (నినాదం):** చేర్యాల పట్టణ ప్రాంతంలో అనేక సంవత్సరాల నుండి పెద్ద చెరువు ప్రాంతంలో అంత్యక్రియలు ప్రజలు నిర్వహించబడుతున్నాయి కానీ ఈ ప్రాంతంలో విశాలమైన స్థలం ఏర్పాటు కానీ స్థాన గదులు గాని, దాన సంవత్సరాలు చేయడానికి ఇలాంటి నిర్మాణాలు కట్టలేదు చెరువు నిండినప్పుడు దాన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు చెట్ల తో నిండు ఉండి వ్యర్థ పదార్థాలు అక్కడే వేయడం వలన దుర్వాసన వస్తున్నది నీటి సౌకర్యం లేకపోవడంతో ట్యాంకులతో తినిపిం చుకుని ఆరు బయట స్నానం చేసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అధికారులు అని నాయకులు గాని ఇప్పటివరకు స్మశాన వాటికను కట్టించాలని ఇలాంటి దృష్టి పెట్టలేదు కులాల వారీగా మతాలు వారీగా కొన్ని వర్గాలు స్మశాన వాటికలు కట్టించినప్పటికీ భూమిలేని వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు నాయకులు గాని స్మశాన వాటిక నిర్మాణం కోసం దృష్టి సాధించి స్మశాన వాటికను కట్టించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నాలుగు దశాబ్దాల అనంతరం ఇంటర్ పరీక్ష

**"చదువుకు వయస్సుతో సంబంధం లేదంటూ యువతకు సందేశం**

**యువత లక్ష్యంతో ముందుకెళ్లాలి**

**మావోయిస్టు "మాజీ" అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ**







**కోరుట్ల, మే 13 (నినాదం):** నాలుగు దశాబ్దాలు "మావో" ఉద్యమం బాట పట్టి అంచెలంచెలుగా అగ్రనేతగా ఎదిగిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో ఇంటర్ పరీక్ష రాసి "చదువుకు వయస్సుతో సంబంధం లేదని యువతకు చక్కని సందేశాన్ని అందించారు. నాడు మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసి అగ్రనేతగా ఎదిగిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ నాలుగు దశాబ్దాల అనంతరం మళ్లీ పరీక్ష హాల్‌లో అడుగుపెట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ సెకండ్ ఇయర్ తెలుగు పరీక్ష రాసి విద్యకు వయస్సు అడ్డుకాదని చాటి చెప్పారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో జరిగిన పరీక్షకు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ప్రత్యేక అనుమతి తీసుకున్నారు. 1984-85 సంవత్సరంలో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన కాలంలో విప్లవ భావజాలానికి ఆకర్షితుడై రాడికల్ స్టూడెంట్ యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్, మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లి చదువు మధ్యలోనే ఆగిపోయింది. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించినా తెలుగు పరీక్ష మిగిలిపోయింది. ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన దేవ్‌జీ మళ్లీ చదువుపై దృష్టి సారించి బుధవారం తెలుగు పరీక్ష రాశారు. భవిష్యత్తులో "లా" చదివి న్యాయవాదిగా మారాలనే లక్ష్యంతో ఇంటర్ తెలుగు పరీక్ష రాస్తున్నట్లు దేవ్‌జీ తెలిపారు. "పరిస్థితుల కారణంగా అప్పట్లో చదువు పూర్తి చేయలేకపోయా.. అని ఇప్పుడు ఇంటర్ పూర్తి చేసి "లా"చదవాల నుకుంటున్నాను. చదువుకు వయస్సుతో సంబంధం లేదని యువత లక్ష్యంతో ముందుకెళ్లాలని తిప్పిరి తిరుపతి పేర్కొన్నారు. మావోయిస్టుగా పని చేసిన అగ్రనేతగా ఎదిగిన నాలుగు దశాబ్దాల అనంతరం విద్యా బాట పట్టి ఇంటర్ పరీక్ష రాసిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ యువతకు స్ఫూర్తి దాయకం.



## ఆఫీసు సర్కారీ..
# లోనంతా ప్రయివేటు గిరి

**ప్రభుత్వ ఆఫీసులో సొసైటీ సారు హడావిడి**

**అధికారుల పక్కనే నేమ్‌ప్లేట్‌తో టేబుల్**

**ఆఫీసు ఎవరిదో తెలియని గందరగోళం**

**చర్చనీయాంశంగా ఈ ఇద్దరి వ్యవహారం**




ఏడీ కార్యాలయంలో బోర్డు పెట్టుకుని మరీ కూర్చున్న సొసైటీ ఛైర్మన్

**నాగర్‌కర్నూల్, మే 13(నినాదం):** సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల కుర్చీలు ఖాళీగా ఉండటం చూస్తుంటాం. ఇక్కడి అధికారి మాత్రం తమ పక్కనే ప్రయివేటు వ్యక్తికి టేబుల్ కుర్చీ వేయించి మరీ పొజీషన్ ఇస్తున్నాడు. సదరు వ్యక్తి తన వ్యక్తిగత వ్యవహారాలన్నీ చక్కదిద్దుకోటంతో పాటు ఆఫీసుకు వచ్చిన వారిపైనా పెత్తనం చెలాయిస్తున్నాడట. ఎంత ఘాటు దోస్తానోగానీ ఆ వ్యక్తిని సదరు అధికారి మాత్రం ఏమీ అనడట.వెరసీ ప్రభుత్వ కార్యాలయం పద్దతుల్లో పతనమవుతున్నా పక్కనే ఉండి ప్రోత్సహిస్తాడట. ఇంతకీ అది ఏ ఆఫీసు,ఏ ఊరు అనుకుంటున్నారా ? ఎవరో,ఎక్కడో కాదు నాగర్ కర్నూలు జిల్లా మత్స్య శాఖ ఏడీ కార్యాలయమే,దాన్ని ఆక్రమించింది అదే శాఖ సొసైటీ ఛైర్మనే. కాగా వీరిద్దరి జోడీ ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాన్నే ప్రయివేటు వాళ్ల అడ్డాగా మార్చింది. సదరు ఏడీ బాధ్యతా రాహిత్యమో లేక ఛైర్మన్ కు గల అలుసో గానీ అధికారుల ప్రక్కనే నేమ్ ప్లేటుతో కూడిన టేబుల్ వేసుకుని మరీ ధర్జాగా తన వ్యవహారం చక్కబెడుతున్నాడు. అనేక అవసరాలకోసం వచ్చిన సాధారణ ప్రజలపై అజమాయిషీ చెలాయిస్తున్నాడని ఇబ్బందులు పడ్డ వాళ్లే చెబుతున్నారు.

**బోర్డే సర్కారీ.. లోనంతా ఛైర్మన్ గిరీ...**

అలా ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఒక ప్రైవేటు వ్యక్తి వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. అధికారిక గదిలోనే టేబుల్, బీరువా ఏర్పాటు చేసుకొని, దర్జాగా కూర్చుంటూ వచ్చిన వారిపై పెత్తనం చెలాయిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఏ బిడ్డ... ఇది నా అడ్డ..!" అన్నట్టుగా వ్యవహరిస్తున్న ఆయన తీరు కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జిల్లాలో ప్రస్తుతం ఈ తంతు హాట్‌టాపిక్‌గా మారింది. కార్యాలయంలోకి వచ్చే వారితో మాట్లాడటం, ఫైళ్ల విషయంలో జోక్యం చేసుకోవడం, అధికారిని కలిసేందుకు వచ్చే వారిని నియంత్రించడం వంటి వ్యవహారాలు కూడా అతని కనుసన్నల్లోనే జరుగుతున్నాయనే చర్చ సాగుతోంది.మత్స్యశాఖ కార్యాలయంలో ఏడి గదిలోనే సొసైటీ చైర్మన్ హడావిడి చేస్తుంటే అందులో అధికారి ఎవరో, ప్రైవేటు వ్యక్తి ఎవరో పాలుపోక జనం గందరగోళానికి గురవుతున్నారు. అధికారితో సొసైటీ చైర్మన్ చట్టాపట్టాలు వేసుకొని కార్యాలయ వ్యవహారాలు చక్కబెట్టే తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తుల ప్రవేశానికే పరిమితులు ఉంటాయి. అలాంటిది ప్రభుత్వ గదిలోనే టేబుల్, నేమ్‌బోర్డు ఏర్పాటు చేసుకొని ఓ ప్రైవేటు వ్యక్తి అధికార ధోరణిలో వ్యవహరించడం ఇక్కడి వారందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈకార్యా లయంలో సిబ్బంది కంటే అతడే ఎక్కువ అధికారంతో వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలూ వ్యక్తమవుతున్నాయి. అసలు "ఇది ప్రభుత్వ కార్యాలయమా..? లేక సొసైటీ కార్యాలయమా..?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మత్స్యశాఖ ఏడి--సొసైటీ చైర్మన్ సాన్నిహిత్యం ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటువ్యక్తులు వ్యవహరిస్తున్నారంటే సంబంధిత అధికారి ఎంత స్వేచ్ఛ ఇచ్చారో అర్థమవుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కలెక్టరేట్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టిసారించి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ తంతుపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే సహకారంతో
## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కపిల్**





**మల్కాజిగిరి, మే 13 (నినాదం):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాకతీయ నగర్ (187) డివిజన్ వాజ్పేయినగర్‌లో మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కపిల్, డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో డివిజన్ లోని పలు కాలనీలకి వెళ్లి డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆరోగ్య వివరాలు తెలుసుకొని సిద్ధి రాములుకి ఆర్థిక సహాయం ను అందజేశారు. స్థానిక ప్రజలు ఎవరైనా చనిపోతే స్నానాలు చేయడానికి రూమ్స్ లేవని, బావి లేదని ఇబ్బందులు పడుతున్నామని, వాటర్ ట్యాంక్ కట్టి ఇవ్వమని కపిల్ ను కోరారు. ఈ సందర్భంగా కపిల్ వెంటనే స్పందించి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికు తీసుకెళ్ళి సమస్యలను వివరించి స్నానాలకు ట్యాంక్, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు, మరమ్మతులు సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ సీనియర్ అర్వ రాజు, బాలరాజు యాదవ్, ధరన్, ప్రభ, కుట్టి శ్రీను, జాను, నారాయణ రెడ్డి, ప్రీతి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**కుత్బుల్లాపూర్, మే 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ కాలనీకి చెందిన గణపతి కుమారుడు అగస్టిన్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకునే ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆ కుటుంబానికి అండగా నిలిచాడు. లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు బుధవారము డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ చేతుల మీదుగా మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు రుద్ర అశోక్, మల్లేష్ గౌడ్, వేణు యాదవ్, బాబు గౌడ్, దాసు, పాపయ్య గౌడ్, పాపిరెడ్డి, మహేందర్, సాయి, విట్టల్ ముదిరాజ్, బ్రహ్మానందం చారి, లక్ష్మారెడ్డి, వీరారెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ

టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.






## రెజ్లింగ్ నేపథ్యంలో
# పెద్ది మూవీ

**దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు**




ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.

## కన్నడసీమలో
# తీవ్ర విషాదం

**గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి**



కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు. దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## బన్నీతో మరోమారు
# జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠ పురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.

## విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్-మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787